www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 5 జూన్ 2025
5
చిత్తూరు



ఏనుగుల దాడిలో రైతు మృతి

- మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే
- రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందజేత



మృతుని కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మురళీమోహన్

ప్రజాశక్తి- ఐరాల: మండలంలోని నాగావాండ్లపల్లి గ్రామంలో ఏనుగు దాడిలో మృతి చెందిన రైతు గణపతి యాదవ్ మృతదేహానికి పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. మంగళవారం రాత్రి పొలం వద్ద నిద్రిస్తున్న రైతు గణపతి యాదవ్ (57)పై ఏనుగు దాడి చేసింది. ఈ ఘటనలో గణపతి యాదవ్ అక్కడిక్కడే మరణించారు. మృతునికి భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నాగవాండ్లపల్లె గ్రామానికి చేరుకుని గణపతి యాదవ్ మృతదేహానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం తరపు నుంచి తక్షణ సాయం కింద రూ.5లక్షల చెక్‌ను అందజేశారు. బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఏనుగు దాడి ఘటనపై అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. దారితప్పి జనావాసాల్లోకి వస్తున్న ఏనుగుల గుంపులను తిరిగి అటవీ ప్రాంతంలోకి పంపడంలో మరింత సమర్ధవంతంగా వ్యవహరించాలని అటవీ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. తక్షణ సాయం కింద బాధిత కుటుంబానికి రూ.5లక్షలు అందజేయడం జరిగిందని, రెండో విడతలో మరో రూ.5లక్షలు అందిస్తామని తెలిపారు.

అందరి కృషితోనే పర్యావరణ పరిరక్షణ..

- నేడు ఉపాధి హామీ చట్టం ద్వారా
- 2.83 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం...
- ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి....
- అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని విజయవంతం చేయండి
- చిత్తూరు జిల్లా డ్వామా పీడీ రవికుమార్

ప్రజాశక్తి- చిత్తూరు (యాదమరి):

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మానవాళి మనుగడ కోసం భూమిని పునరుద్ధించడం, అనాలోచిత మానవచర్యల వల్ల పర్యావరణానికి వాటిల్లుతున్న అనర్థాల ప్రజలకు తెలియజెప్పేందుకు చిత్తూరు జిల్లా ఉపాధి హామీ చట్టం ద్వారా ప్రజలు, రైతులు ఉపాధి సిబ్బంది భాగస్వామ్యంతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చిత్తూరు జిల్లా ఉపాధి హామీ పథక సంచాలకులు డాక్టర్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ పంచభూతాల సమాహారమే పర్యావరణం. గాలి, నింగి, నేల, నీరు, నిప్పు వేటికి అవే ప్రత్యేకం. కాలుష్యపు కాసారంలో నలుగుతున్న పంచభూతాలు మానవ మనుగను ప్రశ్నిస్తుంది. పీల్చే గాలి మొదలు ప్రతి ఒక్కటి



అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఉపాధి హామీ ద్వారా నాటేందుకు సిద్ధం చేసిన మొక్కలు

కలుషితమైపోతుంది. భవిష్యత్తు తరాల వారికి చక్కటి పర్యావరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉంది. ఆధునిక జీవనశైలికి తోడు, మానవాళి అవసరాల కోసం చేపడుతున్న చర్యలు భూమి, నీరు, గాలి పర్యావరణ వ్యవస్థలకు తీవ్రనష్టం కలిగిస్తున్నాయి. ఇటువంటి చర్యలను కట్టడి చేయడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించాలి. గాలి, నీరు మానవాళికి ప్రణాధారం వాటిని వినియోగించే ప్రతివ్యక్తి తన వంతు బాధ్యతగా మొక్కలు నాటాలి అనే ఉద్దేశంతోనే ఉపాధి హామి ద్వారా పెద్ద ఎత్తున జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం చేపడుతున్నాం.

నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చిత్తూరు జిల్లాలోని 31 మండలాలు 700 గ్రామపంచాయతీల్లో ఈ సంవత్సరం సుమారు 4289 ఫారం పాండ్, (పంట సంజీవిని) కుంటలు ఇప్పటికే పూర్తయ్యాయి. ఉపాధి హామీ పథకం ద్వారా 2.83 లక్షల మొక్కలను పర్యావరణ దినోత్సవం సందర్భంగా నాటేందుకు ఉపాధి హామీ సిబ్బందిని సమాయత్తం చేశాం. పంట సంజీవిని కుంటల చుట్టూ పండ్ల మొక్కలైన మామిడి, కొబ్బరి, దానిమ్మ, జామ, నిమ్మ, సపోటా మొదలైన పండ్ల మొక్కలను రైతుకి ఉచితంగా ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది అందించనున్నారు. అలాగే వ్యవసాయ రైతులు పొలం గట్లపై కలప సంబంధించిన మొక్కలు నాటేందుకు టేకు, రోజ్ వుడ్, మహాగని, రెడ్ శాండిల్, రకాలైన మొక్కలను సోషల్ ఫారెస్ట్ నుండి తెప్పించి అవసరమైన రైతులు ప్రతి ఒక్కరికి ఉచితంగా మొక్కలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మండల అసిస్టెంట్ ప్రోగ్రాం అధికారులకు ఉపాధి సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఉపాధి హామీ అధికారులు సిబ్బంది పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు.



మండలంలో ఫారం ఫండ్స్‌పై మొక్కలు నాటేందుకు గుంతలు తీస్తున్న కూలీలు

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొనాలి..: పీడీ



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిల్లాలోని అన్ని మండలాల్లోని ఉపాధి హామీ సిబ్బంది రైతులతో భాగస్వామ్యం ప్రతి ఒక్కరు మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలన్నారు. పంట సంజీవిని పూర్తయిన వాటిలో చుట్టూ పండ్ల మొక్కలు, రైతుల పొలాల గట్లలో కలప మొక్కలు నాటించే విధంగా ఉపాధి సిబ్బంది అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో భాగస్వామ్యులు కావాలని కోరారు.

గాయపడిన యువకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: చిత్తూరు నగరంలో ఇటీవల వర్షానికి పలమనేరు రోడ్డులో చెట్టు కూలిన ఘటనలో తీవ్రంగా గాయపడిన మిట్టూరుకు చెందిన యువకుడు యశ్వంత్ కుమార్‌ను బుధవారం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన చికిత్స అందించడం కోసం రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. అన్ని విధాలుగా ఆదుకుంటామని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట నాయకలు వసంత్ కుమార్ ఉన్నారు.



యశ్వంత్‌ను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే గురజాల

ప్రభుత్వ కార్యాలయాలలో సోలార్ రూఫ్ టాప్

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్

ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం ద్వారా రాయితీతో సోలార్ రూఫ్ టాఫ్ నిర్మించుకోవడంపై మరింత అవగాహన కల్పించడంతో పాటు వీటి ఏర్పాటుకు మండల, గ్రామస్థాయి కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ట్రాన్స్‌కో, నెడ్ క్యాప్ అధికారులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరంలో ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలుకు సంబంధించి ట్రాన్స్ కో, నెడ్ క్యాప్, జిల్లా పరిషత్, రెస్కో, డిఆర్డిఏ, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరితో కలసి రెండవ జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సోలార్ రూఫ్ టాఫ్ ద్వారా ఉత్పత్తి చేసే విద్యుత్‌తో ఇంటి అవసరాలను తీర్చుకోవడంతో పాటు మిగులు విద్యుత్‌ను తిరిగి గ్రిడ్‌కు అమ్ముకోవడం ద్వారా ఆదాయం పొందవచ్చునని, ఈ విషయంపై అవగాహన ఉన్నప్పటికీ మొదట మొత్తం నగదును చెల్లించి తరువాత ప్రభుత్వం రాయితీ పొందే అంశంపై వినియోగదారులకు ఉన్న సందేహాలను పూర్తి స్థాయిలో నివృత్తి చేసేందుకు మండల, గ్రామస్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల స్థాయి కమిటీలో డిఆర్డిఏ ఏపిఓలు, ట్రాన్స్‌కో ఏఈలు, బ్యాంకర్లు ఒక కమిటీగా ఏర్పాటు కావాలని, అలాగే గ్రామస్థాయిలో కూడా సచివాలయ సిబ్బంది డిఆర్డిఏ, మెప్మా వారి సిబ్బందితో సంబంధిత బ్యాంకుల అధికారులతో కమిటీలు ఏర్పాటు కావాలన్నారు. సోలార్ రూఫ్ టాఫ్ ఏర్పాటు చేసుకునేందుకు ఆసక్తి ఉన్న వినియోగదారులకు వ్యక్తిగతంగా కమిటీ వారు మాట్లాడి వారికి అవసరమైన రుణ సహాయం నిమిత్తం సంఘాలలోని మహిళలకు స్త్రీ నిధి, ఉన్నతి, బ్యాంకుల ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టడంలో భాగంగా మొదట కమిటీల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో అవకాశమున్న మేర సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటుకు అన్ని శాఖల జిల్లా అధికారులు చొరవ చూపాలని ఆదేశించారు. సమావేశంలో ట్రాన్స్‌కో ఎస్ఈ ఇస్మాయిల్, నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ అబ్దుల్ గయాజ్, జెడ్పి సీఈఓ రవికుమార్ నాయుడు, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, డిపిఓ సుధాకర్ రావు, రెస్కో ఎండి సోమశేఖర్, కమిటీ సభ్యులు బంగారుపాళ్యం జెడ్‌పిటిసి సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ప్రధాన మంత్రి సూర్య ఘర్ యోజన పథకం అమలపై సమీక్షిస్తున్న జిల్లా కలెక్టర్

జూలై 9న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలి : యూనియన్ గౌరవ అధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపు

ప్రజాశక్తి- కుప్పం రూరల్: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, అంగన్వాడీలకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, జూలై 9న జరిగే సమ్మెను అంగన్వాడీలందరూ కలిసి జయప్రదం చేయాలని బుధవారం కుప్పం అంగన్వాడీల జనరల్ బాడీ సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షుడు వాడ గంగరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశం యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన గంగరాజు మాట్లాడుతూ ఐసిడిఎస్ ఏర్పాటు చేసి 50సంవత్సరాలు పూర్తి అవుతున్నప్పటికీ సంస్థాగతం చేయాలని అంగన్వాడీలకు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకుండా నిర్లక్ష్యం చేయడం దారుణమన్నారు. ఐసిడిఎస్ లక్ష్యం నెరవేరడంలో కీలకపాత్ర పోషిస్తున్న అంగన్వాడీల వేతనాలు పెంచకపోవడం ఏమిటి అని ప్రశ్నించారు. అంగన్వాడీ సెంటర్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే ఆలోచన వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకువచ్చి అంగన్వాడీలకు వేతనాలు పెరిగే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను ప్రస్తుత ప్రభుత్వం అమలు చేయాలని, తెలంగాణలో లాగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, మినీ సెంటర్ లను మెయిన్ సెంటర్ గా మార్చే జీవోలను వెంటనే విడుదల చేయాలని, పనిభారం తగ్గించి, అన్ని రకాల యాప్‌లను రద్దు చేసి ఒకే యాప్ పెట్టాలని, అర్హులైన వారికి అందరికీ సూపర్వైజర్ పోస్టులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం కోసం అంగన్వాడీలందరూ ఐక్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో అంగన్వాడీలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అంగన్వాడీ యూనియన్ సీనియర్ నాయకురాలు ప్రమీల, ప్రాజెక్టు కార్యదర్శి సరళ, నాయకులు కస్తూరి, మునిరత్న, అనిత, భారతి, కృష్ణవేణి, లక్ష్మి, నందిని, లావణ్య, కాంచన పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు

వ్యాధుల నియంత్రణకు
సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: సీజనల్, క్రిమి కీటకాల వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణకు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని నగర పాలక ఆరోగ్య అధికారి డాక్టర్ లోకేష్ చెప్పారు. బుధవారం సాయంత్రం చిత్తూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో మలేరియా మాసోత్సవాల్లో భాగంగా సీజనల్, క్రిమికీటకాల వల్ల వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణపై నగరపాలక ఇంజనీరింగ్, ప్రజారోగ్య విభాగం అధికారులు, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా అధికారి మాట్లాడుతూ.. రానున్న వర్షాకాలం నేపథ్యంలో వ్యాధులు వ్యాప్తి చెందకుండా తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానంగా దోమలను నియంత్రించే చర్యల ద్వారా ప్రమాదకర డెంగీ, మలేరియా వంటి వ్యాధులను నియంత్రించాలన్నారు. ఇందుకోసం మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు, నీరు నిల్వ చేరకుండా చర్యలు తీసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, సాయంత్రం సమయాల్లో ఫాగింగ్ చేపట్టాలన్నారు. మురుగునీటి కాలువలను శుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా పైపులైన్లలో లీకేజీలను పూర్తిస్థాయిలో అరికట్టాలన్నారు. జూన్ నెలలో చేపట్టాల్సిన కార్యక్రమాల యాక్షన్ ప్లాన్‌పై జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ చర్చించారు. క్షేత్రస్థాయిలో ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాలను, దోమల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలన్నారు. ఈసందర్భంగా మలేరియా మాసోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి రామకృష్ణ, డీఈ శ్రావణి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు పర్యావరణ పారిశుద్ధ్య కార్యదర్శులు, ఆరోగ్య కార్యదర్శులు, అమినిటీ కార్యదర్శులు, మేస్త్రీలు పాల్గొన్నారు.

సనాతన ధర్మంలో విడాకుల ప్రస్తావన లేదు

సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కే నారాయణ

ప్రజాశక్తి - తిరుపతి సిటీ : పవన్ కళ్యాణ్ మూడు పెళ్లిళ్లను గురుంచి గతంలో నేనెపుడు మాట్లాడలేదని, సనాతనధర్మాన్ని పవన్ కళ్యాణ్ నెత్తికెక్కుచుకున్నాకే, అరాచకమైన క్రూరమైన సనాతన ధర్మాన్ని పాటించేవారిని పవన్ కళ్యాణ్‌తో సహా సమర్ధించే ప్రతి ఒక్కరిని శిక్షించాలని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ డిమాండ్ చేశారు. సనాతన ధర్మాన్ని విమర్శించే వారిపై పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకోవాలంటున్నారు, కానీ ఆ ధర్మాన్ని సమర్థించే వారిని శిక్షించాలన్నారు. సనాతన ధర్మంలో విడాకులు ఉంటాయా అని ప్రశ్నించానన్నారు. సనాతన ధర్మంలో విడాకులే లేనప్పుడు పవన్ కళ్యాణ్ విడాకులు ఎలా ఇచ్చారని ఆయన పునరుద్ఘాటించారు. సెక్యులరిజాన్ని నాశనం చేసే ఈ సనాతన ధర్మాన్ని పాటించేవారిని శిక్షించాలని, విమర్శించే వారిని కాదని నారాయణ తెలిపారు.

ఇంటింటి చెత్తసేకరణ వంద శాతం జరగాలి

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: జిల్లాలో మున్సిపాలిటీ పరిధిలో ఇంటింటి చెత్తసేకరణ వంద శాతం జరగాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా సచివాలయంలోని సమావేశపు మందిరం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని మున్సిపాలిటీ పరిధిలో పారిశుద్ధ్యం, మౌలిక వసతులపై మున్సిపల్ కమిషనర్లతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల పరిధిలో ఇంటింటి చెత్తసేకరణ వంద శాతం నిర్వహించాలని, సచివాలయ పరిధిలో చెత్త సేకరణపై శ్యానిటరీ ఇన్స్పెక్టర్ల సంతకంతో నివేదికలు తయారు చేసి సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాలు, ముఖ్యమైన ప్రదేశాల గోడలపై పోస్టర్‌లను అతికించరాదని, ఇప్పటికే ఉన్న పోస్టర్‌లను



తొలగించాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో పన్నుల వసూళ్లను సమర్థవంతంగా చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో పన్నుల వివరాలతో పాటు 2025-26 ఆర్థిక సంవత్సరంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై కార్యాచరణ ప్రణాళిక రూపొందించి సమర్పించాలన్నారు. వైద్యఆరోగ్య శాఖతో సమన్వయం చేసుకుని ఏరియా ఆసుపత్రులలో నమోదవుతున్న కేసుల వివరాలను పరిశీలించి వ్యాధులు ప్రబలుతున్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మరమ్మతులకు గురైన వీధి దీపాలకు మరమ్మతు చేపట్టాలని, విరిగిన చెత్తకుండీల స్థానంలో కొత్త వాటిని ఏర్పాటు చేయాలని తెలిపారు. డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, తాగు నీరు క్లోరినేషన్ చేయాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంక్‌లను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు చిత్తూరు, కుప్పం, పలమనేరు, పుంగనూరు, నగరి మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి- చిత్తూరు అర్బన్: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎప్పుడూ రైతుల సంక్షేమాన్ని కోరుకుంటుందని ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ చెప్పారు. బుధవారం చిత్తూరు రూరల్ మండలం తుమ్మిందపాలెం గ్రామంలో రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అన్ని సమయాల్లో రైతులకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న వేరుశనగ విత్తనాలను



విత్తన కాయలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

సద్వినియోగం చేసుకొలని, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు అలవాటు చేసుకోవాలని, యాంత్రీకరణ ద్వారా సులభంగా పనులు చేయాలన్నారు. ఈసందర్భంగా రైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. పలువురు రైతులకు 90శాతం రాయితీతో బిందు సేద్యం పరికరాలను, జొన్న గ్రాస్ విత్తనాలను, పశువుల దాణా బస్తాలను పంపిణీ చేశారు. ఉద్యానవన రైతులకు ఏరియా ఎక్స్టెన్షన్ సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. అంతకుముందు నీటి సరఫరా కోసం నూతన బోరు, మోటారును ప్రారంభించారు. జరిమడుగు గ్రామంలో గంగమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జయచంద్ర నాయుడు, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్ర ప్రకాష్, ఎంపీడీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారి వేణుగోపాల్, స్థానిక నాయకులు రఘు, మోహన్ రాజ్, రాజేంద్ర, కాటమరాజు, కాశి పాల్గొన్నారు.

త్వరలో అందుబాటులోకి తుడా టవర్స్

తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి



తుడా టవర్స్ పనులు పరిశీలిస్తున్న చైర్మన్ డాక్టర్ దివాకర్ రెడ్డి

ప్రజాశక్తి - తిరుపతి టౌన్: తిరుపతి నడిబొడ్డున నిర్మితమవుతున్న తుడా టవర్స్‌ను త్వరలోనే పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. బుధవారం తుడా అధికారులతో కలిసి ఆయన తుడా టవర్స్ నిర్మాణ పనులను పరిశీలించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పక పాటించాలని సూచించారు. అదేవిధంగా నిబంధనలకు అనుగుణంగా నిర్మాణం జరగాలన్నారు. తుడా టవర్స్ రైల్వే స్టేషన్ బస్టాండుకు సమీపంలో ఉండడంతో డిమాండ్ అధికంగా ఉందని పేర్కొన్నారు. ఎక్కడా రాజీ పడకుండా టవర్స్ నిర్మాణం నిర్ణీత గడువులోపు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తుడా సెక్రటరీ శ్రీకాంత్, సూపరింటెండెంట్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీంద్ర, డిఈ భాష, ఏ ఈ షణ్ముగం, కేపిసి కాంట్రాక్టర్ సుశీల్ ఇతర ఇంజనీర్లు పాల్గొన్నారు.

గంగ జాతరలో ఎమ్మెల్యే


గంగజాతలో పాల్గొన్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: మండలం పాతపేట గ్రామ గంగ జాతరలో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పాల్గొన్నారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన బుధవారం అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జాతర కమిటీ సభ్యులు ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించి సత్కరించారు. వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని, అందరూ క్షేమంగా వుండాలని వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్రహ్మణ్యం శెట్టితో పాటు బైరెడ్డిపల్లి, వికోట మండల నాయకులు రంగనాథ్, రాంబాబు, ధీరజ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

యోగాంధ్రను విజయవంతం చేయాలి: జెడ్‌పి సీఈవో

ప్రజాశక్తి -బైరెడ్డిపల్లి: యోగాంధ్ర విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని జెడ్‌పి సీఈవో వి రవికుమార్ నాయుడు పేర్కొన్నారు. యోగాంధ్రపై స్థానిక ఎంపిడివో కార్యాలయంలో పలు శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, విఆర్‌ఓలు, సచివాలయ సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని విజయంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజేంద్ర బాలాజీ, తహశీల్దారు ప్రసన్న కుమార్, బైరెడ్డిపల్లి డాక్టర్ వైద్యాధికారి విజయచంద్ర, ఎంఈఓ వేణుగోపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

హర్షల్ ఫౌండేషన్ అన్నదానం

ప్రజాశక్తి-చౌడేపల్లి: హర్షల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం అన్నదానం నిర్వహించారు. మండలంలోని పంచాయతీ కేంద్రం పెద్ద కొండా మరికి చెందిన గౌడప్ప గారి చిన్న రెడ్డప్ప వర్ధంతి సందర్భంగా పుంగనూరులోని తెలుగు తల్లి వృద్ధాశ్రమం, చౌడేపల్లి బస్టాండులలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హర్షల్ ఫౌండేషన్ సభ్యులు అనురాధ, సంతోష్, తెలుగు తల్లి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు రేవతి, దాత శ్రీనాథరెడ్డి పాల్గొన్నారు. దాతలను పలువురు సన్మానించారు.

ఘనంగా గంగ జాతర

ప్రజాశక్తి-సోమల: సోమల మండలంలోని సోమల పంచాయతీ దిడ్డివారిపల్లి, నంజంపేట పంచాయతీలలో మంగళవారం, బుధవారం గంగ జాతర వేడుకలు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి మట్టి విగ్రహాన్ని తయారుచేసి నడివీధిలో ప్రతిష్టించి పూజలు చేశారు. సాయంత్రం అమ్మవారి మట్టి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. రెండు గ్రామాలలో గంగ జాతరకు బంధువులు, స్నేహితులు, మిత్రులు గ్రామాలకు తరలి వచ్చారు. గ్రామాలలో రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి బాణాసంచాలు పేల్చారు.



ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశకి-చౌడేపల్లి: ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో క్షయ ముక్తభారత్ ర్యాలీని బుధవారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి దీర్ఘకాలిక వ్యాధులు మధుమేహం, మద్యం తాగడం, పొగ తాగడం వంటి వారిని గుర్తించి వారికి క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తామన్నారు. అనంతరం అనుమానితులను క్షయ పరీక్షలు చేయించి నిర్మూలనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.



నీటి సమస్య పరిష్కారం

ప్రజాశక్తి -పుంగనూరు : మండలంలోని ఊటూరు తండా గిరిజనుల గ్రామంలో నీటి సమస్యలు పరిష్కరించి గ్రామానికి నీరు అందించామని టిడిపి మండల అధ్యక్షుడు మాధవరెడ్డి తెలిపారు. గ్రామంలో నూతనంగా ఏర్పాటైన బోరు, పైప్ లైన్, టాన్స్‌ఫార్మర్, ట్యాంక్ ను ప్రారంభోత్సవం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిందని గ్రామాల్లో ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కరిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీవీ రెడ్డి, కృష్ణానాయక్, సమిపతి, గిరి, సయ్యద్ సుహేల్ బాష, మోహన్ రెడ్డి, జనసేన నాయకులు విరుపాక్షి, చైతన్య పాల్గొన్నారు.

కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వ పథకాలు గిరిజనులకు అందించాలి

ప్రజాశక్తి-పలమనేరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనులకు అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్ మూర్తి పేర్కొన్నారు. దర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ పథకానికి సంబంధించి బుధవారం పలమనేరు మండలం, జగమర్ల పంచాయతీ, దేవలంపేట ఎస్టీ కాలనీలో భూగర్భ జలాల శాఖ డిడి గోవర్ధన్ రెడ్డి, జిల్లా మత్స్య శాఖ ఏడీ రవీంద్ర రెడ్డి, జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి గుణశేఖర్ రెడ్డి లతో కలసి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు గిరిజనలకు అందేలా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దర్తీ ఆబా జంజాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ ద్వారా ఎంపికైన జగమర్ల పంచాయతీ దేవలంపేట గిరిజన గ్రామాన్ని సమగ్ర , అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామంలో మొత్తం 194 కుటుంబాలు, 659 మంది ఉండగా అందులో 110 గిరిజన కుటుంబాలు, 418 మంది వున్నారన్నారు. గిరిజన గ్రామంలో సామాజిక, మౌలిక సదుపాయాలు, ఆరోగ్యం, విద్య, జీవనోపాధిలో కీలకమైన అంశాలను గుర్తించి వీటి ద్వారా గిరిజన గ్రామం సమగ్ర అభివృద్ధి, అన్ని సంక్షేమ పథకాలు గిరిజనలకు అందేలా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. డిఆర్‌డిఎ విద్య, వైద్యం, స్త్రీ శిశు సంక్షేమ, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీ రాజ్, జిల్లా పంచాయతీ అధికారి, వ్యవసాయ అనుబంధ శాఖలు, విద్యుత్, టెలికమ్యూనికేషన్స్, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి శాఖల అధికారులు దేవలంపేట గిరిజన కాలనీకి వెళ్లి పరిశీలించాలన్నారు. వీటికి సంబంధించి గిరిజన సంక్షేమ శాఖ అధికారి 144 అంశాలకు సంబంధించిన పార్మెట్‌ను సంబంధిత శాఖలకు పంపిణీ చేసిందన్నారు. అందులో మీ శాఖ సంబంధించిన వివరాలు నింపి అందించాలని చూచించారు. దీనిపై కలెక్టర్ ప్రతినెలా జిల్లా స్థాయి కమిటీలు చర్చిస్తారన్నారు. శాఖలు అందించిన సమాచారాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తారని తెలిపారు. ఎస్టీ కాలనీలో తాగు నీటికి ఇబ్బందిగా వుందని, డ్రైనేజీలు నిర్మించాలని, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటు చేయాలని, కొందరికి ఆధార్ కార్డులు లేవని, ఆవులు, మేకలు కొనుగోలుకు రుణాల మంజూరు చేయాలని గిరిజన కాలనీ ప్రజలు సభ దృష్టికి తెచ్చారు. తాగునీరు, డ్రైనేజికి సంబంధించి డిపిఆర్ తయారు చేసి ఎస్‌ఈకి పంపామని ఎఈ తెలిపారు. మినీ అంగన్‌వాడీ కేంద్రం మంజూరైందని, ఆధార్ కార్డులకు సంబంధించి ఈ కాలనీలో ఎంత మందికి ఆధార్ కార్డులు అవసరమో జాబితా తయారుచేసి ఇస్తే ఆధార్ కార్డులు తీయించడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, దేవలంపేట ఎస్‌టి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎస్ మూర్తి


మాట్లాడుతున్న జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి మూర్తి

సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ

ప్రజాశక్తి -వి కోట : మండల పరిధిలో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీలో బుధవారం రైతులకు ప్రభుత్వం రాయితీపై అందించిన వేరుశనగ విత్తన కాయలు పంపిణీ ప్రశాంతంగా నిర్వహించారు. బోడిగుట్లపల్లి , కుంబార్లపల్లి పంచాయతీలలో టిడిపి మండల అధ్యక్షులు ఏఎమ్ రంగనాథ్ ఆధ్వర్యంలో విత్తన కాయలు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి చంద్రబాబు ముందు చూపుతో సీజన్ ప్రారంభంలో రైతులకు రాయితీ వేరుశనగ విత్తన కాయలను అందించడం అభినందనీ యమన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా లాభ పడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వికోట మండల వ్యవసాయ అధికారి రాజ్యలక్ష్మి , టిడిపి ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి రాంబాబు, ధీరజ్, సర్పంచ్ విశ్వనాథ్, ఎంపీ కృష్ణప్ప , ప్రకాష్ కుమార్ పాల్గొన్నారు.

గుడిపల్లి: గుడిపల్లి మండలంలోని రైతు సేవా కేంద్రంలో బుధవారం సబ్సిడీ వేరుశనగ విత్తనాల పంపిణీని ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. అర్హులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు , రైతులు, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.


బైరెడ్డిపల్లిలో


రామకుప్పంలో

బైరెడ్డిపల్లి: ఖరీఫ్-2025 సీజన్ కు సంబంధించి బైరెడ్డిపల్లి మండలానికి 1313.1 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలను మండల కేంద్రంలోని 13 రైతు భరోసా కేంద్రాలలో ఏవో గీత కుమారి ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకుల చేతుల మీదగా రైతులకు బుధవారం పంపిణీ చేశారు. అనంతరం ఏవో గీత కుమారి మాట్లాడుతూ సబ్సిడీలో వేరుశనగ విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు పొలంలో సాగు చేసే విధంగా వినియోగించుకోవాలని సూచించారు.

బంగారుపాళ్యం: మండల కార్యాలయంలో వ్యవసాయ అధికారి చిట్టిబాబు ఆధ్వర్యంలో వేరుశనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 1,270 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, రిజిస్టర్ చేసుకుని సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ధరణి ప్రసాద్, మండల కార్యదర్శి జనార్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

రామకుప్పం: మండల పరిధిలోని పంద్యాల మడుగు, బందార్లపల్లి, మణింద్రం, గోరివిమాకులపల్లి గ్రామ పంచాయతీలో వేరుశనగ విత్తనాలను టిడిపి నేతలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి, కార్యదర్శి నర్సింహులు, మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకట్రామ గౌడు, గుర్రప్ప,గంట్లప్ప గౌడు, కృష్ణా నాయక్, మహమ్మద్ రఫీ, విశ్వనాథ్, మనోహర్ ,మురళీమోహన్, చంద్రారెడ్డి , అప్పాలప్ప, సిబ్బంది పాల్గొన్నారు.

గుడిపాల: రాష్ట్రంలో ప్రజల అవసరాలను తీర్చి, వారిని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని గుడిపాల మండలం బసవా పల్లిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రైతులకు రాయితీపై వేరుశనగ విత్తనాలను పంపిణీ చేశారు. రైతులకు అవసరమైన వేరుశనగ విత్తనాలను పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, చంద్ర ప్రకాష్, బాలాజీ నాయుడు, సుమతి, గురజాల చెన్నకేశవ నాయుడు, వ్యవసాయ శాఖ అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పెద్దపంజాణిలో

పెద్దపంజాణి: మండల కేంద్రంలో వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ రెడ్డప్ప ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయభాస్కర్ రెడ్డి, టిడిపి మండల నాయకులు రుద్ర మూర్తి నాయుడు, భాను ప్రతాప్ రెడ్డి, మురహరిరెడ్డి,సుధాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, గంగోజి, వేమారెడ్డి పాల్గొన్నారు.


మంత్రితో ఫోను ద్వారా మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

విత్తనాల కొరతను పరిష్కరించండి..

వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడికి ఎమ్మెల్యే వినతి

ప్రజాశక్తి -యాదమరి: పూతల పట్టు నియోజక వర్గంలో వేరుశనగ విత్త నాల కొరత తీవ్రంగా ఉండటంతో రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి అచ్చె న్నా యుడుతో టెలిఫోన్ ద్వారా పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ మాట్లాడారు. తక్షణమే అవసరమైన గింజలను మరింత అధికంగా అందించాలని విజ్ఞప్తి చేశారు. వేరుశనగ విత్తనాల కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సాగు సీజన్ మొదలైనప్పటికీ సరిపడా విత్తనాలు లభించకపోవడం వల్ల వ్యవసాయ పనులు నిలిచిపోయే పరిస్థితి నెలకొందని ఎమ్మెల్యే తెలిపారు. పూతలపట్టు నియోజకవర్గానికి అత్యవసరంగా అదనంగా విత్తనాలను తరలించాలని మంత్రి అచ్చెన్నాయుడిని కోరినట్లు చెప్పారు. మంత్రి అచ్చెన్నాయుడు ఈ అంశంపై సానుకూలంగా స్పందించారని, జిల్లా వ్యవసాయ అధికారులతో సంప్రదించి త్వరలోనే అవసరమైన వేరుశనగ విత్తనాలు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.


మాట్లాడుతున్న రాష్ట్ర నోడల్ అధికారిణి అనురాధ

పాఠ్య పుస్తకాలు సకాలంలో అందించాలి

రాష్ట్ర నోడల్ అధికారిణి

ప్రజాశక్తి- రామకుప్పం: రాష్ట్ర ప్రభుత్వం అం దిం చిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర విద్యార్థిని విద్యా ర్థుల కిట్లను పాఠశా లలు ప్రారంభమయ్యే లోపు అందించాలని రాష్ట్ర నోడల్ అధికారిణి అనురాధ కోరారు. బుధవారం మండల ఎంఆర్‌సిలో విద్యార్థుల నోటు పుస్తకాలు, టెస్ట్ బుక్కులు, బెల్టులు తదితర వస్తువులను పరిశీలించారు. పాఠశాలలు ప్రారంభంతోనే పిల్లలకు సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనాలు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సి ఎం ఓ మధుసూదన్ నాయుడు, సిబ్బంది రాజేంద్ర, రమేష్, చాన్ భాష, శంకర్, మంజు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - యాదమరి: మండల సర్వసభ్య సమావేశం గురువారం ఉదయం 10 గంటలకు యాదమరి మండల పరిషత్ అధ్యక్షులు సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు యాదమరి మండల అభివృద్ధి అధికారి వేణు తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి యాదమరి మండల పరిధిలోని అన్ని శాఖల మండల స్థాయి అధికారులు, శాఖలకు సంబంధించిన పూర్తి సమాచారంతో సమావేశానికి హాజరు కావాలని కోరారు.


మాట్లాడుతున్న కెవికె సమన్వయకర్త కె మంజుల

దేశవాళీ పంటలు కాపాడుకుందాం

- పోషక విలువలను పెంపొందించుకుందాం
- కెవికె సమన్వయకర్త కె మంజుల

ప్రజాశక్తి -సోమల: దేశవాళీ పంటలను సాగు చేస్తున్న రైతులు వాటిని కాపాడుకుంటూ మన ఆహారంలో తీసుకోవడం ద్వారా పోషక విలువలు లభిస్తాయని కెవికె సమన్వయకర్త కె మంజుల పేర్కొన్నారు. మేజర్ పంచాయతీ కేంద్రం కందూరు రైతు సేవా కేంద్రంలో 'వికసిత్ కృషి సంకల్ప అభయాన్'ను రైతుల సమక్షంలో నిర్వహించారు. కలికిరి ఉద్యానవన కళాశాల ప్రిన్సిపాల్ స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం వివిధ పంటల్లో తెగుళ్లను తట్టుకుని అధిక దిగుబడినిచ్చే రకాలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఒక ప్రణాళిక పద్ధతిలో పంటలు సాగు చేస్తే లాభం పొందవచ్చునని, సోలార్ డ్రైయిర్ల్, ప్రాసెసింగ్ యూనిట్ల ద్వారా టమాటా మామిడి పంటలలో విలువ ఆధారిత ఉత్పత్తులు చేసి అధిక లాభాలు పొందవచ్చన్నారు. వ్యవసాయ అధికారి సుధాకర్ మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ సాగు ద్వారా ఖర్చు తగ్గి అధిక లాభా లు రైతు పొంద వచ్చని తెలిపారు. ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వివిధ రకాల పరికరాలు రాయితీతో లభిస్తాయని విఎఎ మంజునాథ్ రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో పలువురు టమాటా రైతులు ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్నారని ప్రభుత్వమే టమాటాకు రైతుకు లాభదాయకమైన ధరలు ఇచ్చి కొనుగోలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారిణి చందన ప్రియ రైతులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న స్థానికులు

కార్యకర్తలకు అండ: ఎమ్మెల్యే

ప్రజాశక్తి- వి కోట : టిడిపి కార్యకర్తలకు, నాయకులకు కష్టసుఖాలలో టిడిపి అండగా నిలుస్తుందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి పేర్కొన్నారు. ఆయన వికోట మండలంలో బుధవారం సుడిగాలి పర్యటన చేశారు. మండలంలోని చింతమాకుల పల్లె పంచాయతీ టిడిపి వైస్ ఛైర్మన్ రమేష్ సోదరుడు గంగాధరం ఎ చిట్టి వివాహానికి ఆయన హాజరయ్యారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పురుషోత్తం రెడ్డి గృహప్రవేశానికి స్థానిక నేతలతో కలిసి హాజరయ్యారు. చింతమాకుల పల్లి కి చెందిన చంద్రశేఖర్ రెడ్డి ఎ చిట్టి కుమారుడు రేవంత్ రెడ్డి కొద్దిరోజుల క్రితం హైదరా బాదులో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వారి కుటుంబీ కులను కలసి పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో ఆయనతో పాటు ఆ పార్టీ మండల అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు రాంబాబు, సూపర్ బజార్ ఉపాధ్యక్షులు సుధాకర్, యువ నాయకులు ధీరజ్, శబరిష్, హరి, మురుగేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు


యోగా పోటీల్లో విజేతలను ఎంపిక చేస్తున్న దృశ్యం

మండల విజేతల ఎంపిక

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: యోగాంధ్ర 2025లో భాగంగా గ్రామ సచివాలయ పరిధిలో ఎంపికైన విజేతలకు మండల స్థాయిలో ఎంపిక పోటీలు నిర్వహించి విజేతలను ఎంపిక చేసినట్లు ఎంపీడీవో సతీష్ తెలిపారు. బుధవారం గంగాధర నెల్లూరు మండల పరిధిలోని గ్రామ సచివాలయాలలో యోగా శిక్షణ పొంది ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంఓటి శిక్షకుల ద్వారా పోటీలు నిర్వహించి ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్, ఏవో లోకేష్, పంచాయతీ కార్యదర్శులు, యోగా శిక్షకులు పాల్గొన్నారు.

క్రికెట్ అభిమానుల మృతి బాధాకరం

ప్రజాశక్తి -పుంగనూరు: బెంగళూరు స్టేడియంలో క్రికెట్ విజయోత్సవ ర్యాలీలో అభిమానులు చనిపోవడం బాధాకరం అని జిల్లా ప్రియాంక సేవాదళ్ అధ్యక్షుడు సజ్జాద్ భాష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలాదిమంది అభిమానులు రావడం దురదృష్టకరం, బాధాకరం అన్నారు. భారతదేశంలో క్రికెట్ నిషేధించాలని, కోట్లాదిమంది యువతకి మేలు జరుగుతుందన్నారు. కోట్లాది లక్షలాది రూపాయలు భారతీయ క్రికెట్ బోర్డు క్రికెట్లో సంపాదిస్తున్నా ఒక్క రూపాయి కూడా ప్రజల కోసం ఖర్చు చేయడం లేదన్నారు. ఇటువంటి క్రికెట్లు రకరకాల పేరుతో క్రికెట్లు సెంటిమెంట్ యువత దగ్గర ప్రజల దగ్గర లక్షలాది కోట్లు సంపాదిస్తున్నారన్నారు. వెంటనే ఈ క్రికెట్ మ్యాచ్ భారత్ లో నిషేధించాలని, ఇతర క్రీడల్ని ప్రోత్సహించాలి అని డిమాండ్ చేశారు.

సంక్షేమ పథకాల ఊసే లేదు: మాజీ ఎమ్మెల్యే


బంగారుపాళ్యంలో

ప్రజాశక్తి -బంగారుపాళ్యం: సంక్షేమ పథకాల ఊసే లేదని మాజీ ఎమ్మెల్యేలు సునీల్ కుమార్, లలిత కుమారిలు అన్నారు. ప్రజల వెన్నుపోటు దినోత్సవాన్ని వారు బుధవారం నిర్వహించారు. మొదట అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెప్పిన సూపర్ సిక్స్ హామీలు అమల చేయక పోగా ప్రజల వంచన చేసి అధికారం చేపట్టారని ప్రజలకు వెన్నుపోటు పొడిచిన దినంగా ఈరోజు నిర్వహిస్తున్నామన్నారు. అనంతరం తహశీల్దారు కార్యా లయం వద్ద ధర్నా నిర్వహించి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి ఉపాధ్యక్షులు ధనంజయ రెడ్డి, జెడ్పి మాజీ ఛైర్మన్ కుమార్ రాజా, జెడ్పిటిసి సోమశేఖర్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గంగాధర నెల్లూరు: గంగాధర నెల్లూరు మండల కేంద్రంలో వెన్నుపోటు దినంలో భాగంగా మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కృపాలక్ష్మి మాట్లాడుతూ నిరుద్యోగులను, రైతులను మోసం చేసిన కూటమి ప్రభుత్వం ఎన్నిక లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకం సైతం అమలు చేయలేదని విమర్శించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో జనం తరలివచ్చి నిరసన వ్యక్తం చేశారు. గంగాధర నెల్లూరు మండల కేంద్రంలోని పెట్రోల్ బంకు సమీపం నుండి భారీ ర్యాలీగా వచ్చి ఎంపీడీవో కార్యాలయం ముందు భాగంలో ఉన్న డాక్టర్ అంబేద్కర్, వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి మండల తహశీల్దారు కార్యాలయంలో వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ లోని వైసిపి మండల అధ్యక్షులు, వైసిపి నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, అభిమానులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.


జిడినెల్లూరులో



పుంగనూరులో

పుంగనూరు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిందని ప్రజలను వంచించి, మోసపు హామీలతో అధికారంలోకి వచ్చిందని మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వ వంచనను ఎండగడుతూ పుంగనూరు లో బుధవారం భారీగా వెన్నుపోటు దినం ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రైవేటు బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు భారీ ర్యాలీ ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు మాజీ ఎంపీ రెడ్డప్ప, మున్సిపల్ ఛైర్మన్ అలీమ్ బాష, ఎంపీపీ అక్కిసాని భాస్కర్ రెడ్డి, అనీషా రెడ్డి, నాగభూషణం, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపిటిసిలు, జడ్పిటిసిలు, ప్రజాప్రతి నిధులు, వైసిపి నాయకులు భారీగా పాల్గొన్నారు.


పలమనేరులో

పలమనేరు: పలమనేరు పట్టణంలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ ఆధ్వరంలో వెన్నుపోటు దినం నిర్వహించారు. ర్యాలీ సిల్క్ ఫామ్ నుండి ఆర్డిఓ ఆఫీస్ వరకు నిర్వహించారు. పలమనేరు ఆర్డీవో కార్యాల యంలో ఆర్డీవో వేరే కార్యక్రమానికి వెళ్లడంతో ఇన్‌ఛార్జి రమేష్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా జెడ్‌పి ఛైర్మన్ జి శ్రీనివాసులు, వైసిపి కన్వీనర్ హేమంత్ కుమార్ రెడ్డి, చంగారెడ్డి, మండి సుధా గణేష్ యాదవ్ , బాలాజీ నాయుడు, గోపిరెడ్డి యువరాజ్ కృష్ణమూర్తి, రెడ్డప్ప కేశవులు, ప్రహల్లాద తదితర నాయకులు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

కూటమి నేతల సంబరాలు

ప్రజాశక్తి- గంగాధర నెల్లూరు: మండల కేంద్రం లోని బస్టాం డు కూడలి లో టిడిపి నేతలు సంబరాలు చేసుకు న్నారు. బుధవారం కూటమి ప్రభుత్వం ఏర్పాటై ఏడాది కావడంతో టిడిపి నేతలు బస్ స్టాప్ కూడలిలో కేక్ కట్ చేసి ఒకరికొకరు రంగులు చల్లుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి కృష్ణమనాయుడు, జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్, జిల్లా ఎస్‌సి సెల్ ప్రధాన కార్యదర్శి దేవసుందరం, జీడి నెల్లూరు మండల అధ్యక్షుడు స్వామిదాస్, ఎస్‌ఆర్ పురం మండల అధ్యక్షుడు జయశంకర్ నాయుడు, పెనుమూరు మండల అధ్యక్షుడు రుద్రయ్య నాయుడు, కూటమి నాయకులు మోహన్ నాయుడు, రాజశేఖర్ నాయుడు, మురళి నాయుడు, జ్యోతి యాదవ్, మోహన్ మురళి, గోపి, సతీష్, ప్రకాష్, పలువురు నాయకులు పాల్గొన్నారు.


ఏడాది సంబరాలు నిర్వహిస్తున్న టిడిపి నేతలు

రొంపిచర్ల : వైసిపి నాయకులు బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినోత్సవానికి బదులు గుండెపోటు దినం జరుపుకుని వుండాల్సింది' అని పుంగనూరు నియోజకవర్గం పులిచెర్ల మండల తెలుగు యువత అధ్యక్షులు గోపి నాయుడు అన్నారు. కొత్తపేటలోని టిడిపి కార్యాలయంలో ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ వైసిపి నిర్వహించిన వెన్నుపోటు దినాన్ని, వాస్తవానికి గుండెపోటు దినంగా పరిగణించాలన్నారు. ప్రజలు గత ప్రభుత్వ అరాచక పాలనను తిప్పికొట్టేందుకు చంద్రబాబు నాయుడుకు పట్టం కట్టారన్నారు. టిడిపి ప్రభుత్వం ఏడాది పూర్తయిన సందర్భంగా మిఠాయిలు పంచి, బాణ సంచాలు పేల్చి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. రోగులు యోగ సమాచారాలు కనుక్కుని ఆస్పత్రిలో పరిసర ప్రాంతాలు, పరిశుభ్రతను పరిశీలించారు.

కుప్పం టౌన్ : కుప్పం పట్టణంలో జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరేష్ ఆధ్వర్యంలో సుపరిపాలన సంబరాలను జనసైనికులు, వీర మహిళలు ఘనంగా నిర్వహించారు. ఛత్రపతి శివాజీ కూడలిలో వీర మహిళలు పొంగళ్లు పెట్టి సంబరాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, ఉత్తమ ప్రతిభను కనబరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పలమనేరులో

పలమనేరు: పలమనేరు టవర్ క్లాక్ వద్ద బుధవారం జనసేన ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పరిపాలన పై సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారుపాలెం: 'న్యాయమే గెలిచింది..' అని ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ మండల అధ్యక్షులు ధరణి ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి గౌరవ అధ్యక్షులు జయప్రకాశ్ నాయుడు, ప్రధాన కార్యదర్శ జనార్దన్ గౌడ్, మాజీ జడ్పిటిసిలు వెంకటేశ్వర్లు చౌదరి, లతా, పలువురు టిడిపి నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి వేరుశనగ విత్తనాలు పంపిణీ



ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: మండలానికి ఈ ఖరీఫ్ సీజన్‌కు 1,530 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు అందాయని, రైతులకు 40 శాతం సబ్సిడీతో 30 కిలోలు మొత్తం రూ.2,790 కాగా రైతుకు రూ.1,674తో గురువారం పంపిణీ చేస్తామని మండల వ్యవసాయాధికారిణి భవాని బుధవారం తెలిపారు. వేరుశనగ విత్తనాలు అవసరమైన రైతులు తమ ఆధార్ కార్డు, భూమి పాసు బుక్, ఆధార్ కార్డుతో లింక్ అయిన ఫోన్ తో వచ్చి రిజిస్టర్ చేసుకోవాలని ఆమె సూచించారు. జూన్ 5వ తేదీ కోటగరం, ముక్కళత్తూరు, నెల్లేపల్లి, పాపిరెడ్డి పల్లి, పాత వెంకటాపురం, పెద్ద కాల్వ, వేపంజేరి, వింజంలలో రిజిస్ట్రేషన్‌లు చేస్తామని తెలిపారు. అర్హులైన వారు సబ్సిడీ విత్తనాల పంపిణీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సోమల: సోమల మండలంలోని రైతులకు రాయితీ వేరుశనగ విత్తనాల పంపిణీ రిజిస్ట్రేషన్ చేయించుకున్న మరుసటి రోజు విత్తన పంపిణీ ఉంటుందని వ్యవసాయ అధికారి సుధాకర్ బుధవారం పేర్కొన్నారు. మండలంలోని 13 రైతు సేవా కేంద్రాలలో 819 క్వింటాళ్ల వేరుశనగ విత్తనాలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని ఐదవ తేదీ ఇరికిపెంట, సోమల, నెల్లిమంద, కందూరు, నంజంపేట, ఆవులపల్లి, పెద్ద ఉప్పరపల్లి రైతు సేవా కేంద్రాలలో రిజిస్ట్రేషన్లు చేసి ఆరవ తేదీ విత్తన పంపిణీ ఉంటుందని తెలిపారు. 30 కేజీల వేరుశనగ విత్తనాలు సబ్సిడీ ధర 1,674 రూపాయల విక్రయిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ సమయంలో రైతులు తమ పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్, మొబైల్ నెంబర్ వెంట తీసుకురావాలని కోరారు.

చౌడేపల్లి: వేరుశనగ విత్తనాలు ఈనెల 5వ తేదీ నుంచి పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ అధికారిణి జ్యోతమ్మ తెలిపారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాలలో వేరుశనగ కాయలు కావాల్సిన రైతులు వారి పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. 5వ తేదీ గడ్డంవారిపల్లిలో అందిస్తారన్నారు. 1059 క్వింటాళ్ల వేరుసెనగ విత్తనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అర్హులైన రైతులు పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు.

పలమనేరు: పలమనేరు మండలంలో రైతులకు వేరుశనగ విత్తనాలు గురువారం నుండి పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి సంధ్య తెలిపారు. మండలానికి వేరుశనగ విత్తనాలు 672 క్వింటాంళ్లు వచ్చాయని అర్హులు రిజిస్టర్ చేసుకుని తీసుకోవాలని సూచించారు.


పలమనేరులో